# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

## కట్టెల రేషనింగు

ఈక్రిందివిధంగా హెచ్చించారు. అందువల్ల నెలకొక 300 టన్నులవరకు పెరిగింది.

వివరం

| | వియ్యం రేషన్ 10 యూనిట్లకు లోపువారికి | 10 యూనిట్లకు పైనవారికి |
|---|---|---|
| నెలకు రు30ల లోపల వరుమానం వున్నవారికి | 2 గుండ్లు | 3 గుండ్లు |
| రు 30 నుండి రు 100ల వరుమానంవున్నవారికి | 3 .. | 4 .. |
| రు 100 పైన వరుమానం వున్నవారికి | 4 .. | 5 .. |

## పింగాణీ ఫ్యాక్టరి

ఆనంగవంగ నెల్లూరులో ఒక వరిత్రమాగారం నెలకొల్పబడ్డది అదే పింగాణీఫ్యాక్టరి. (సిరామిక్) మహోదక్కని, అందమైన, వనితసంగల పింగాణీ వస్తువులు తయారగుచున్నవి. మార్చిలో శాంతి రామమూర్తిగారిచేత ప్రివేశోత్సవం జరుపబోతున్నారు. జిల్లాలోని ధనవంతులంతా చేయూతనిచ్చి యీ పరిశ్రిమను ఉద్ధరించడం అవసరం. దీనికి కావలసిన ముడిసరుకు మస్తుగ యీజిల్లాలో సిద్ధంగావుంది.

అసలువిషయంమరిదా: 18 తేదిరాత్రి మేనేజింగ్ డైరెక్టరు అల్లారెడ్డి శంకరరెడ్డిగారు ఫ్యాక్టరిలో ఒక చిన్నరుజేశారు. పెద్దలంతావచ్చారు. కమ్మనివిందును సేవించి, నిర్మితమగు సామగ్రినంతా దర్శించవచ్చారు. ఇక్కడతయారైన సామగ్రి విదేశీకేమీ తీసిపోవడంలేదనుమా ?

## కోతులు.

ఏమండి కమిషనరుగారూ! టవునులో కోతుల దాడ జాస్తిగావున్నది. కాయగూరలుగాని, వండ్లు వలావులుగాని తినేపాత్రి క్షుంలేకుగదా! యిండ్లలోదూరి నానా చిలిపిపనులు చేస్తున్నవిస్వామీ! యిదివరకు కమీషనర్లు యీ వానర బలగాన్ని పట్టించి కిష్కింధాపురానికి పంపారు. తామూ గూడ అనుగ్రహిస్తే హాయిలు సుఖపడిరారు మహాప్రభో!

## ఆవులనుజంపి చెప్పులదానం.

వెంకటగిరి వ్రిటిషు పూర్‌హౌసువద్ద భిక్షపాలదానం జేస్తున్నారట. రేవు కస్తూరిబా నిధిక్రింద జరిగే కృతరశణకేంద్రింలో భిక్షపాల అర్పులో వగదాగం తాము ఖరిస్తానన్నారట. అనలు తన రాజ్యంలో గోవులకు మూతులుగట్టి రైతాంగాన్నంతా పీడించి దుర్నీపేరా వసూలుచేసిన డబ్బుతో ఎక్కడనో ఒకాకొన్ని నల్లని పిల్లలకి పాలతో గొంతుదడుపడాదట. స్వామి! అవులజంపి చెప్పులదానం చేసేదానికంటే, గోవులం మూతులకు గట్టిన చిక్కాలు విప్పి అవి కడుపునిండా బొక్కడు గడ్డి తినేట్లుచేస్తే వదివేలు.

## టంకురోడ్డు దుమ్ము.

మావరెంటు యింజపీరు దాక సందర్భములో ఆయన కారు మెత్తంగా నడవడానికని యర్ర్రిదుమ్ము టంకురోడ్డులో పోశారట. దాని దారి వర్ణనాతీతం టవునుహాల్ సెక్రిటరిన్నీ, మునిసిపల్ చేర్మేనున్నూ అటువంటి లక్ష్మయ్య యింతమాత్రిమన్నా పుణ్యం కట్టుకోలేదా! కమీషనరుగారూ, ముందు ఆ దుమ్ము యెత్తిపోయించవయ్యా.

## సన్మానం

మొన్న 18 తేది కృష్ణాష్టమిరోజు పురమందిరాన బ్రహ్మాండమైన పేదలకు అన్నదానకార్యం జరిగింది. గిరావరవంగూరాజిరిగింది లనాకు అర్పిసవపూరమహర్షి సోముల అప్పారాయగారికి జరిపిన సన్మానంలో రేలాంకిలోరం పద్దయ్య 65 అంకాలల ఇంద్లవివేశవంచావంజేశారు.గృహనిర్మాణానికి కమిటీ ఒకటి ఏర్పడింది. ఈలాంటి స్థలదానమే వీరికి ఏలూరులో గూడ జరిగింది. కాని గృహనిర్మాణం జరగలేదు. ఎక్కడ ముందు గృహనిర్మాణంజరిగితే అక్కడ వీరి శాశ్వతకాపురం అన్నమాట.

## జవుకీ వర్తకులకు శిక్షలు.

కావలి, కోట శ్రీరాములుగారు 1-8-43 కు పూర్వము తయారైన మిల్లుగుడ్డ 18-3-44 వరకు స్టాకింగు చేయుంచనందుకు రు 300 జుల్మానా విధించబడింది.

. . .

ఇందుకూరుపేట బొంతంశెట్టి కన్నయ్యశెట్టిగారు నిర్ణయించిన ధరకంటె గుడ్డ ధర జాస్తికి అమ్మినారని, గణపతినాయుడుగారి కోర్టు రు 260 లు జుల్మానా విధించింది.

## మైకా విచారణకమిటీ

కేంద్రప్రభుత్వం నియమించిన మైకా విచారణ సంఘంవారు బీహారునుంచి గూడూరుకు యీనెల 8 తేదివచ్చి, 4 పెద్దమైకాగనులు, 4 ఫ్యాక్టరీలు చూచారు. 8 మంది మైకాయజమానుల విచారించారు మైకా కార్మికులుగూడ తమకోర్కెలను కమిటీవారికి నివేదించుకున్నారు. గూడూరునుంచి మద్రాస్‌వెళ్ళి, 17 తేది అక్కడనుంచి కమిటీవారు వెళ్ళిపోయారు.

## గోధుమలు రేషన్.

రేషన్‌లో ఇచ్చే గోధుమలతో పదార్థములు ఎట్లా తయారు చేసుకొనేది కలెక్టరుగారు, వారి సతీమణి, నేషనల్ వార్‌ఫ్రంటువారు ప్రిచారం చేయుచున్నారు. 21 తేది కలెక్టరుగారి పాలెంలో 'గోధుమల వంట' ప్రిదర్శించి రొట్టెలుచేసి పంచారు. కలెక్టరుపాలెం హరిజనులు పంచియివ్వబడిన అరొట్టెలు తిన్నతర్వాత "అయ్యో, మాకీ గోధుమలువద్దు

(దీనికొరకు 7 పేజీలో)

## నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 90/1933.

వాదిగారు: వెంకటగిరి రాజాగారు

ప్రతివాదులు: 1, అదూరు వీరాస్వామయ్య చనిపోయినందున వారసులు 2 మార్లు, 3, అదూరు వెంకటచలమయ్య, 4 ఆ సుబ్రహ్మణ్యం, (2) అప్పకొట్టి వెంకసుబ్బయ్య చనిపోయినందున వారసు 6, అప్పకుట్టి వెంకటసుబ్బమ్మ—

3,4: ప్రతివాదుల సాకిన వెంటేరు, కాళహస్తి డివిజన. 5. ప్రతివాది సాకిన వీరసవార రా॥ గూడూరు.

యీనెంబరున 1 ప్రతివాది అదూరు వీరాస్వామయ్య చనిపోయినందున ఆతనికొమార్లను 3, 4 ప్రతివాదులను వారసులుగా అంగీకరించి వారంటు అమలుజరుపుకొనుటకున్నూ 2 ప్రతివాది అప్పకుట్టి వెంకసుబ్బయ్య చనిపోయినందున 5 ప్రతివాది అప్పకుట్టి వెంకటసుబ్బమ్మను వారసుగాఅంగీకరించి వారంటు అమలుజరుపుకొనుటకున్నూ వాదిగారు దరకాస్తు దాఖలుచేసుకొని యున్నారు. గనుక యందుకు 3, 4, 5 ప్రతివాదులు యేమైన ఆక్షేపణలున్నయెడల తే 28—2—45విన పగలు 10 గం॥ యీకోర్టువారిముందు హాజరై తెలుపుకోవలయును

నెల్లూరు, 22—2—45. } యం. వరహాదారి, వాదిగారి అడ్వకేటు.


ఈశ్వర్స్
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

స్టాకిస్టులు:
సి. సుబ్బారావు & సన్సు, రవి ఫార్మసీ.
కె. యస్. రావు & సన్సు, శ్రీ వెంకటేశ & కో. అర్బన్ ఫార్మసి. నెల్లూరు.



ఇంతవఱకు ఏచిత్రమూ పొందని సన్మానము
ప్రజలు తన్మయులై ఆనందించుచున్న చిత్రము




ప్రారంభము:

శనివారం 10-2-45

| | | |
|---|---|---|
| నెల్లూరు : | .... | వినాయకసినిమా |
| గుంటూరు : | .... | రాధాకృష్ణ టాకీస్ |
| బెజవాడ : | .... | మారుతీసినిమా |

— త్వరలో —

| | | |
|---|---|---|
| భీమవరం | .... .... | వెల్‌కంటాకీస్ |
| రాజమండ్రి | .... .... | కృష్ణాసినిమా |

— బెజవాడ శ్రీనివాస్ ఫిలిమ్సు వారి విడుదల —

*Distributors for Andhra, Orissa & Bengal :*

**CHAMRIA TALKIE DISTRIBUTORS,**

MADRAS SECUNDARABAD BEZWADA GUNTAKAL




### పాదుక

షికార్, రామరాజ్య, సికందర్, చిత్రాలు ఇన్ని వారాలు ఇంకా చూపిస్తున్నారని ఆశ్చర్యపడుతున్నారు! ఎందాకా ఈ సంభ్రమం?

శోభనవారి 'పాదుకా'ను చమరియావారు కదలించే దాకా! సుప్రసిద్ధ తారాగణం కన్నాంబ, పుష్పవల్లి, అద్దంకి, సి. యస్. ఆర్. ఇత్యాదుల కర్ణపేయమైన గానం విన్నదాకా. (బల్లిటీ)

## 'సీతారామ జననం'

ఘంటసాల బలరామయ్య ప్రణీతంబైన 'సీతారామజననా' దృశ్యప్రబంధం దర్శయామి. ఇందులో సీతారామ జననమేగాదు సీతారామ కల్యాణంవరకు గూడా కథసాగింది.

మన ఆంధ్ర చిత్రనిర్మాతలు ముందుఆలోచిస్తుంటేవి ఆర్థికపరిస్థితి. పెట్టినడబ్బు వస్తుందా, రాదా? డబ్బువచ్చేదానికి మార్గాలేమిటి? ఏ యే ఘట్టాలుచొప్పిస్తే పామరజన రంజకంగావుంటుంది? అని ఆలోచించవలసిన దుర్గతివుంది. అందువల్ల కళాకాంతులకంటే ధనార్జనమార్గమే ఎక్కువప్రాధాన్యంలో వుంటుంది. ప్రొడ్యూసరొకరు, దర్శకుడొకరుగా వున్నప్పుడుమాత్రం యీధ్యానంలో కొంతమార్పుండవచ్చుగాని, యిద్దరూ ఒకరేఅయినప్పుడు అన్నివదలి ధనసేకరణమార్గంమీదనే యెక్కువప్రాధాన్యం వుంచవలసివస్తున్నది. ఇక పెట్టుబడీగూడా చూచుకోవలసినప్పుడు తమకిష్టంలేకున్నా పెట్టుబడిదారు మాటగూడా వేదాక్షరంగా పాటించవలసిన దౌర్భాగ్యంగూడావుంది. కావున ఆంధ్రనిర్మాతలు కథాసేకరణం మొదలుయీధ్యానంతోనే ప్రారంభించవలసివస్తున్నది

అదీగాక ఆంధ్రలోకం యీకళకుకొత్తది, ఎంతట్నుగూడా చాలాకొత్త. ప్రేక్షకలోకం రుచులేమిటో తెలుసుకొన్న దర్శకులుగూడా అంతగాలేరు. అసలు దర్శకులే ప్రేక్షకలోకానికి రుచులాగూడా కల్పించవలసివున్నరేమో? అందువల్ల యింతపెండలకడనే ప్రజలరుచులు తెలుసుకోలేకున్నారని దర్శకులను. దర్శకులందరూ గ్రహింపలేకున్నారని ప్రజలను నిందించిలాభంలేదు. మరికొన్నాళ్లకుగాని యివన్నీ సరుదుకోలేవు. ఇదివరకున్నంతే తమిళచిత్రాలకు, హిందీచిత్రాలకు యిప్పుడు ఆంధ్రదేశంలో చలామణీ ఎక్కువగావటానికిగూడా కారణం ప్రజలు కళాభిజ్ఞతను, రుచిని పెర్చుకుంటున్నారన్నమాట.

అదీగాక యేకంపెనీగూడా 4 ఫిలిములు వరసగా నిర్మించడానికి తగినతాహతు యీనాటికి కలగకపోయె. మనవారు వ్యక్తి వ్యాపారాధిక్య దృష్టివదలి, సంఘ వ్యాపారదృష్టిని అలవరచుకుంటేనేగాని యీకళగూడా అభివృద్ధిపొందలేదు. కావున ఆంధ్రచిత్రముల విమర్శచేసేటప్పుడు పైవిషయాలన్నిటినీ ధ్యానంలోవుంచుకొని చేయవలసిన దుర్గతి మాకూ పట్టింది.

బలరామయ్య మరుపరంలో సహాయంలేకుండా ప్రయాణంసాగించిన సాహసికుడు. ఇతన్నెన్నో చిక్కులు, విరోధాలు యెదుర్కొన్నవి. వాటన్నిటిని అధిగమించి ఆతని స్వయంకృషితో యింతమాత్రం ముందుకురాగలిగినందుకు ప్రశంసింపవలసియున్నది. ఈకారణాలతో బలరామయ్యతీసిన గర్భభంగం, ఈ జననం, యిత్యాదులలో లోపాలుండవచ్చును. యికమీదట మంచిడైరెక్టరును పెట్టుకొని ముందుకుసాగురాదని ఆశిస్తున్నాం.

ఇక సీతారామజననాన్నిగూర్చి రెండుముక్కలు: కథనుగూర్చి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఇంతకంటే యీముహూర్తకరకము 11 వేల అడుగులలో నియమంగూడా దుస్సాధ్యం. సంభాషణలు వ్యావహారిక భాషలోవుంచేసేదాగుండేది. సంగీతంలో ఏమంత ప్రశస్తిలేదు. 'రామలాలి-మేఘశ్యామలాలి' అని కౌసల్యపాడినపాట, 'ఆహా వేదన్నైరిని' అని అహల్యపాడినగీతం, 'పెదలెనుకోదండపాణి' అను కృతి, కంకంటివారి సీసపద్య ప్రవేశం బాగున్నవి. ఈపరిలంలోగూడా విశిగాడు, పాట, తప్పలేదు. ఐతే లాకల్డాడులోమాదిరి రెండుమూడుమాట్లు రప్పించకపోవడం మెరుగే. ఇక ప్రత్యేకంగా చెప్పతగిన విషయాలేమీలేవు. పామరజన రంజకమైన కథగావటం వల్లను, నటీనటవర్గం అనేకులేలమంది వున్నందువల్లను, చిత్రం 11 వేల అడుగులలోపల ముగింపు కావలసి వున్నందువను, చిత్రం విసుగులేకుండా గడచిపోయింది. మరదాను. ఇందులో నెల్లూరుతార కామాక్షిదేవిగూడా మండోదరి పాత్ర ధరించింది. ఇతరులకంటే యీమేమీ తీసిపోలేదు లేండి.

---

## ఇండ్లు అమ్మకం

క్రిందచూపబడిన ఇండ్లు అమ్మకమునకు సిద్ధముగానున్నవి. విక్రయించుకోదలచినవారు ఈక్రింది అడ్రెసునుండి వివరములు పడయగలరు.

ఇండ్లవివరం — నెల్లూరులో

1. W. 7. 129 — అట్టూరువారివీధి సంతపేట.
2. W. 7. 125 — ఆంజనేయవీధి సంతపేట.
3. W. 7. 471 — సంతపేట మెయిన్‌రోడ్డు.
4. W. 7. 116 — సంతపేట మూగాలివారివీధి.

అడ్రసు:-అల్లం వెంకటసుబ్బయ్య W. 7. 129 అట్టూరివారివీధి, సంతపేట, నెల్లూరు.

## స్వీకారం:

మెంకిపిల్ల జన్మదినసంచిక.

మెంకిపిల్ల మాసపత్రిక జన్మదినసంచిక మా కార్యాలయముకు చేరింది. సంచిక ఆకర్షణీయంగా వుంది. వెల 1 రూ.

అనేకవిషయాలపై శ్రీ వ్యాసరి, బలిజేపల్లి, శ్రీరంగం, సముద్రాల, చక్రపాణి, ఇంటూరి, గూడవల్లి, ప్రభృతులు వ్రాసిన రచనలు 32 న్ను ఆకర్షణీయమగు చిత్రాలున్ను వున్నాయి. జన్మదినసంచిక ప్రచురించుటేకాక ఖాసావారి పౌరోహిత్యాన కేసరి విద్యాలయంలో మెంకిపిల్ల తన జన్మదినోత్సవం జరుపుకుంది. సంపాదకులకివే మా అభినందనాలు.

★

శ్రమజీవి జన్మదినసంచిక.

శ్రమజీవి 8 వ జన్మదినసంచిక మాకార్యాలయం చేరింది. వెల 8 అణాలు.

జాతీయరచనామండలి యువకుల కరదీ. ఆంధ్ర సమస్యలపై వ్యాసాలతోనేగాక 1945 క్యాలెండర్ గూడ ప్రచురించారు సంచికలోనే. ఆంధ్రరాష్ట్రంలోని 188 పత్రికల విషయమై తమకు తెలిసిన లోగట్టువివ్వారి సంచికలో. సంపాదకులు పళ్ళనారాయణాచార్యగారికృషి అభినందనీయం.

## మైకాగని కవులుకు యిచ్చుట

నెల్లూరుడిస్ట్రిక్టు మునసపుకోర్టు O. S. No. 427/42 లో డిక్రీదారుఅయిన సేమ రాపూరుతాలూకా ముదిగేడు గ్రామంలో పైనందరు పార్టీలగు అయినాపురం లోకేశరావు, ఈశ్వరయ్య, గాదిరాజు నారసరాజు వగైరాలకు పూర్తిహక్కుగల శ్రీ వెంకటరమణవిలాస్ మైకాగనిలో 5 సంవత్సరములకు కవులుహక్కు:—

గూడూరులో హాస్పిటలు యెదురుగావుండు సత్రిముకద్ద 5-3-45 మధ్యాహ్నం 3 గంటలు మొదలు యాలం వేయబడును. కావలసినవారు పాటలు పెట్టవచ్చును. —కె. సూర్యభగవానులు.
రిసీవరు. (ప్లీడరు)

నెల్లూరు క్రొత్తహాల్లో ★

ప్రతిభావారి
అపూర్వ చిత్రరాజము

17-2-45
నుండి

# సీతారామ జననము

★ ★

గగ్గయ్య
పారుపల్లి
బలిజేపల్లి

కామాక్షిదేవి
కమలాకోట్నీస్
ఋష్యేంద్రమణి

★ ★



డైరెక్టరు:— జి. బలరామయ్య.

అందరూ ఆరితేరిన నటులు, రామాయణములోని ఒక రసమయ ఘట్టాన్ని రక్తి గట్టించారు.

మనమంతా చూచి ఆనందించి ప్రోత్సహించదగిన ఫిలిమిదొకటే.

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)